# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 02 పేజీలు - 6 మంగళవారం 26 నవంబర్ 2024


## వరుడి మెడలో దండను లాక్కెళ్లిన ట్రక్ డ్రైవర్

**తొలి అక్షరం/లక్నో, నవంబర్ 25:** ఉత్తరప్రదేశ్‌లో ఓ పెళ్లి వేడుకలో ఊహించని సీన్ జరిగింది. మరికాసేపట్లో పెళ్లి జరుగుతుందనంగా.. వరుడు ఎంతో ఉత్సాహంగా గుర్రంపై ఊరేగింపుగా వేదిక వద్దకు బయల్దేరాడు. మెడలో కరెన్సీ దండతో డప్పు వాయిద్యాలు, డ్యాన్సుల మధ్య ఎంతో ఉత్సాహంగా వెళ్తున్నాడు. ఇంతలో ఊహించని ఘటన చోటు చేసుకుంది. అటుగా వెళ్తున్న ఓమినీ ట్రక్ డ్రైవర్.. వరుడి మెడలోని కరెన్సీ మాలను లాక్కెళ్లిపోయాడు. ఈ ఘటన మీరట్‌లో చోటు చేసుకుంది. వెంటనే అప్రమత్తమైన వరుడు.. పెళ్లి మండపానికి బదులు మాల కోసం ఆ ట్రక్ డ్రైవర్ వెంట పరిగెత్తాడు. గుర్రం దిగి బైక్ ఎక్కాడు. హైవే వెంబడి ట్రక్‌ను వెంబడించాడు. సినిమా లెవల్లో ట్రక్‌పైకెక్కి క్యాబిన్లోకి దూరాడు. తన డబ్బుల దండను డ్రైవర్ వద్ద నుంచి లాక్కొన్నాడు. అనంతరం వాహనం ఆపి సదరు డ్రైవర్‌ను చితకొట్టాడు. ఇంతలో వరుడి బంధువులు కూడా అక్కడికి చేరుకొని అంతా కలిసి ట్రక్ డ్రైవర్‌ను చితకబాదారు.

## హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాక్



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 25:** జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. హౌసింగ్ సొసైటీలకు కేటాయించిన భూ కేటాయింపులను రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్న లిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూ ములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వాలు బుక్ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించింది. కాగా, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇండ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి అందించారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన భూముల విషయమై సందిగ్ధం నెలకొన్నది.

## ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి

- కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం
- మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి
- రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు
- సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినత్సవం
- పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ




## స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

- ఆదానీ డబ్బులు తీసుకోరాదని నిర్ణయం
- ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం
- కెటీఆర్ జైలుకెళ్లడానికి తహతహలాడుతున్నారని ఎద్దేవా
- విమర్శల నేపథ్యంలో సిఎం రేవంత్ ప్రకటన



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 25:** అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అయితే ఆదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో

వివరాలు 2లో

## సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

- మహారాష్ట్రలో తగిన బుద్ధి చెప్పారు
- రాళ్లలో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు
- బీఆర్ఎస్ మీదే కేసులా... కాంగ్రెస్ మీద కేసులుండవా.?
- మహబూబాబాద్ మహాధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం



**తొలి అక్షరం/మహబూబాబాద్, నవంబర్ 25 :** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో

వివరాలు 2లో

## సంభాల్ కాల్పులపై అత్యంత దురదృష్టకరం

- రాష్ట్ర ప్రభుత్వం వైఖరిపై స్పందించిన రాహుల్ గాంధీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్25:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంభాల్ కాల్పుల ఘటనపై సోమవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. సంభాల్ కాల్పుల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత తొందరపాటు వైఖరి అత్యంత దురదృష్టకరమని అన్నారు. హింస , కాల్పుల్లో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి అని రాహుల్ అన్నారు. "అన్ని పార్టీల మాట

వివరాలు 2లో




## కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత

## రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

- రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు
- సంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు లభించే అవకాశం
- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి
- ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి




## ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే ఎంతో అభివృద్ధి చేశాం



## మహారాష్ట్ర పీసీసీ చీఫ్ నానా పటోల్ రాజీనామా



**తొలి అక్షరం/ముంబై, నవంబర్ 25:** ఇటీవలే జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర కాంగ్రెస్‌లో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. మహారాష్ట్ర పీసీసీ చీఫ్ నానా పటోల్ తన పదవికి రాజీనామా చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు.రాజీనామా పత్రాన్ని హైకమాండ్‌కు పంపారు. కాగా శని వారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 288 స్థానాలకు గానూ ఏకంగా.. 233 స్థానాల్లో జయభేరి మోగించింది. ప్రతి పక్ష మహావికాస్ అఘాడీ కూటమి కేవలం 51 చోట్ల మాత్రమే విజ యం సాధించింది. ఇక కూటమిలో భాగంగా 101 స్థానా ల్లో పోటీ చేసిన కాంగ్రెస్ కేవలం 16 స్థానాల్లో మాత్రమే గెలు పొం దింది. 2021లో నానా పటోల్ మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్య క్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ 17 స్థానా ల్లో పోటీ చేసి ఏకంగా 13 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే.

## సంభాల్ కాల్పులపై అత్యంత దురదృష్టకరం

(మొదటి పేజీ తరువాయి)

వినకుండా పరిపాలన యొక్క అసంబద్ధమైన చర్య పరిస్థితిని మరింత దిగజార్చింది. ఈ ఘటనచాలా మంది మరణానికి దారితీసింది. దీనికి బిజెపి ప్రభుత్వమే ప్రత్యక్ష బాధ్యత వహిస్తుంది" అని రాహుల్ గాంధీ అన్నారు. తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కాంగ్రెస్ నేత కోరారు. హిందూ–ముస్లిం వర్గాల మధ్య చీలికలు, వివక్ష సృష్టించేందుకు బీజేపీ అధికారాన్ని వినియోగించుకోవడం రాష్ట్రానికి గానీ, దేశానికి గానీ ప్రయోజనం కలిగించదని, వీలైనంత త్వరగా ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నాను. "శాంతి మరియు పరస్పర సామరస్యాన్ని కాపాడుకోవడమే నా విజ్ఞప్తి. భారతదేశం ఐక్యత మరియు రాజ్యాంగం యొక్క మార్గంలో ముందుకు సాగేలా చూసేందుకు మనమందరం కలిసి చేరాలి, మతతత్వం మరియు ద్వేషం కాదు " అన్నారాయన. ఆదివారం సంభాల్‌లో జామా మసీదు సర్వేను వ్యతిరేకిస్తున్న ఆందోళనకారులు భద్రతా బలగాలతో ఘర్షణకు దిగిన హింసాత్మక ఘర్షణల నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ సంఘటనలో నలుగురు మృతి చెందారు మరియు 20 మంది పోలీసు సిబ్బందితో సహా అనేక మంది గాయపడ్డారు, నిరసనకారులు వాహనాలను తగులబెట్టారు మరియు పోలీసులపై రాళ్ళు విసిరారు. వారు టియర్ గ్యాస్ మరియు లాఠీ ఛార్జీలతో ప్రతిస్పందించారు. మసీదు గతంలో దేవాలయంగా ఉందని ఆరోపిస్తూ సీనియర్ న్యాయవాది విష్ణు శంకర్ జైన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వే ప్రారంభమైంది.

## కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

### కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 25:** కులగణనకు చట్టబద్ధత ఉందోలేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, యునైటెడ్ పులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి డెడికేటెడ్ కులగణన కమిషన్‌కు 35 పేజీలతో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన సమగ్ర నివేదికను కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం బీసీలకు ఎంతో న్యాయం చేసిందన్నారు. కులగణకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ద్వంద వైఖరిని బీసీలు ఖండించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఎన్నో హామీలు ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## నిజామాబాద్ జిల్లాలో దారుణం

### ఏడాదిన్నర కూతురితో చెరువులో దూకిన తండ్రి

**తొలి అక్షరం/నిజామాబాద్, నవంబర్ 25 :** నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. తండ్రి, కూతురు చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్‌లోని ఇంద్రాపూర్‌కు చెందిన రఘుపతి ఏడాదిన్నర కూతురు నేహ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నది. కూతురు అనారోగ్యంతో మనస్థాపం చెందిన రఘుపతి నిజామాబాద్ శివారులోని న్యాల్క్ మాసాని చెరువులో కూతురితో కలిసి చెరు వులో దూకాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచాం ిమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహకారంతో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి

**కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం**

**మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి**

**రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు**

**సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినత్సవం**

**పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్25:** ప్రజలతో తిరస్కరణకు గురైన వారు పార్లమెంట్‌ను నియంత్రించే పనిలో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలపై చర్చకు అంతా సిద్దంగా ఉండాలని, ప్రభుత్వం అందుకు సంసిద్దంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు.ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నానని మోదీ అన్నారు. దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు.మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేందుకు ప్రయత్నిస్తుంది. గత సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ నిబంధనల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు ఇందులో ఉన్నాయి. కానీ వాటిని పాస్ చేయలేకపోయారు. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ ఆమోదం పొందిన ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. అనేక ముఖ్యమైన బిల్లులపై కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గందరగోళంగా మారే ఛాన్స్ ఉంది.

# స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

(మొదటి పేజీ తరువాయి)

వందకోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతు న్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు.అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు. అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది. అంబానీ, అదానీ, టాటా.. ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకొనే హక్కు ఉంది. గొప్ప సంకల్పంతో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన ఈ వర్సిటీ వివాదాలకు లోను కావడం మంత్రివర్గ సహచరులకు, నాకు, ప్రభుత్వానికి ఇష్టంలేదు. అదానీ గ్రూప్ స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. సీఎస్ఆర్ కింద స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని కోరుతూ ఆ గ్రూప్‌నకు లేఖ పంపాం. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగొద్దు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు' అని సీఎం అన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

(మొదటి పేజీ తరువాయి)

ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్మ్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు.**తెలంగాణ ఉద్యమంలో మానుకోట కీలకం...** ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజ కవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు.**ఫార్మా విలేజ్ ఎవరి కోసం.....** ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

- రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు
- సంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు లభించే అవకాశం
- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి
- ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి




**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 25:** తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు మరో వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తువులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చనట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడిభాగాలు అందించే 'అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. సోమవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. అంబర్- రెసోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలకు ఉత్పత్తి చేసి అందిస్తోందని ఆయన తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పుతుందని శ్రీధర్ బాబు చెప్పారు. దీని వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి) ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న అంబర్ తాజాగా హైదరాబాద్ ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, సిఇఓ మధుసూదన్, డైరెక్టర్ ఎలక్ట్రానిక్స్ డా. ఎస్ కె శర్మ, అంబర్, రెసోజెట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వేరో నాయకున్ని పరామర్శించిన BRS రాష్ట్ర నాయకులు ప్రవీణ్ కుమార్



**తొలి అక్షరం/దంతాలపల్లి, నవంబర్ 25:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం, గ్రామం దంతాలపల్లి లో స్వేరో దర్శనాల ఉమేష్ కొన్ని రోజుల క్రితం గుండె పోటు వచ్చి మరల మంచిగా కోలుకున్నారు. ఆ విషయం తెలుసుకున్న BRS రాష్ట్ర నాయకులు DR. RS ప్రవీణ్ కుమార్, ఉమేష్ స్వగృహం అయిన దంతాలపల్లికి వెళ్లి పరామర్శించారు.

# పాపన్నపేటలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




**తొలి అక్షరం/పాపన్నపేట, నవంబర్ 25:** మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామంలో బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్‌ను మైనంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామంలో ముగ్గురికి సహాయం మంజూరు అయింది. ఈకార్యక్రమంలో నిటలక్షప్ప, శ్రీకాంత్ అప్ప, నరేందర్ గౌడ్,మాజీ ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, గౌస్, లక్ష్మణ్, విటల్, చోటు, ఆబేద్, దోమకొండ కిషన్ రెడ్డి, కలిమియా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నెక్కొండ మండల పరిధిలో ఎం(సిపిఐ)లో చేరికలు




**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని తోపనపల్లిలో సోమవారం ఎం సిపిఐ అనుబంధ ఏఐసీటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్రిపల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ ఆధ్వర్యంలో ఎంసిపిఐ పార్టీలో తూళ్ళ యాకయ్య తోపాటు పది మంది చేరారు.వారికి ఎంసిపిఐ పార్టీ కండువాను ఏఐసీటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్రిపల్లి మొగిలి కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మద్రిపెల్లి మొగిలి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన దివంగత నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ కృషితో ఈ ప్రాంతంలో అనేకమందికి పోడు భూములకు పట్టా పాస్ పుస్తకాలు వచ్చాయని తెలిపారు. ఓంకార్ పై ఉన్న అభిమానంతో తమ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలోని ఓంకార్ అభిమానులంతా తిరిగి ఎంసిపిఐ లోకి రావాలని పిలుపునిచ్చారు. పోడు రైతులు,పేదలపక్షాననిలబడి ఎంసిపిఐ పోరాటం చేస్తుందని చెప్పారు.

# రికవరీ అయిన చరవాణీల అందజేత

**తొలి అక్షరం/పాపన్నపేట నవంబర్ 25:** ఎక్కడైనా సెల్ ఫోన్ పోయినా, చోరీకి గురైన వెంటనే స్థానిక ఠాణాలో తక్షణం ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు.సోమవారం వారికి ఠాణాలో మూడు చరవాణీలు అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు.ఫోన్ పోయినా వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని సూచించారు.




# దాట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి నూతనంగా ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 25:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల లో సోమవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన దాట్ల గ్రామ విద్యార్థులు ఇదే పాఠశాలలో చదివి, ఉన్నత విద్యను అభ్యశించి ఇటీవల జరిగిన డి ఎస్ ఈ 2024లో ఉపాధ్యాయ ఉద్యోగం పొందినందులకు పాఠశాల తరుపున ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ మన పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించారని, తద్వారా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించారని, పిల్లలుగా మీరు కూడా వీరిని ప్రేరణగా తీసుకొని, కష్టపడి ఉన్నత ఉద్యోగాలు సంపాదించాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఉపాధ్యాయులుగా నియామకం అయిన వారు వారి యొక్క జీవిత అనుభవాలు, వారి కష్టాన్ని, ప్రేరేపించిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకొని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా సన్మానం పొందిన వారిలో బి. మమత, బి. శేఖర్, ఎం. మమత, టి. అలేఖ్య, జి. గణేశ్వరి, ఎం. సాయి కుమార్, ఎం. డి. రోషిణి, డి. యాకస్వామి, ఉత్తమ మల్టిపర్పస్ వర్కర్ అవార్డు జిల్లా కలెక్టర్ గారిచే కారోబార్ డి. కంట్లం సన్మానం పొందారు. ఆర్. విజయ్ కుమార్, జి. స్వప్న, కె.. రమేష్, ఎం. సునీత, సి.హెచ్ ప్రేమ్ కుమార్, కె. రామయ్య, వి. మాధవి, గ్రామ కార్య దర్శి భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,నెక్కొండ మండలం నాగారం గ్రామంలో ఐకెపి కి చెందిన ఝాన్సీ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని,అందుకే తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2,320 రూపాయల గిట్టుబాటు ధరను చెల్లిస్తోందని,దానితో పాటు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక ఐకెపి మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని,అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ , నెక్కొండ ఏ పి ఎం శ్రీనివాస్ , సిసి వెంకట్,వివోఏ లు సమ్మెట శ్రీనివాస్, సమ్మెట కవిత, వివో అధ్యక్షురాళ్లు తెప్ప కోమల,దాసరి పద్మ, నాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ లు జమ్ములసోమయ్య ,బొమ్మెరబోయిన రమేష్,నెక్కొండ మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ జంగిలి లక్ష్మీ రాములు, మాజీ వార్డ్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రాయపురం లక్ష్మీ భాస్కర్,తూము బిక్షం, వెంకన్న, ఎల్లయ్య, తాళ్లపల్లి వెంకన్న, తాళ్లపల్లి సాంబయ్య, తాళ్ల పెల్లి సమ్మయ్య, లక్ష్మయ్య, సింగం శ్రీనివాస్ ,రామడుగు శీను, దాసరి లక్ష్మీనారాయణ, కేతిరెడ్డి సంపత్ రెడ్డి, బుర్ర నరసింహారెడ్డి, ఉండ్రాతి మల్లయ్య, తుప్పత్తి కట్టయ్య, బొల్ల యాకయ్య, మందుల యాకయ్య, కడారి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..!!

- సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు డిమాండ్...
- భవన నిర్మాణ కార్మికుల కరపత్రం ఆవిష్కరణ..



**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 25:** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి ఇస్సంపెల్లి సైదులు డిమాండ్ చేశారు. సోమవారం నెల్లికుదురుమండల కేంద్రంలో స్థానిక విశ్రాంతి భవనంలో భవనిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు సీనియర్ నాయకులు బాబు గౌడ్ తో కలిసి కరపత్రం ఆవిష్కరించగా, అనంతరం ఆయన మాట్లాడుతూ భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని, ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు నేరుగా అందించాలని గత ప్రభుత్వం ప్రకటించిన లక్ష మోటార్ సైకిల్స్ ను కార్మికులకు అందించుటకు నిబంధనలు రూపొందించాలి, ప్రమాద మరణానికి 10 లక్షల సహజ మరణానికి ఐదు లక్షలు దహన సంస్కారాలకు ఖర్చు ప్రసూతి వివాహ కానుకలను లక్షకు పెంచాలి, కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్ పిల్లలకు స్కాలర్షిప్లు గృహ వసతి అడ్డలో మౌలిక సౌకర్యాలు, కార్డులు యుద్ధ ప్రాతిపకంగా రెన్యువల్ చేయాలి, ఈశ్రాం గుర్తింపు కార్డులను భవనిర్మాణ కార్మికులందరికీఅందజేయాలని,ప్రమాదాలు గురైన కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలకోరారు. 60 సంవత్సరాల నిండిన్న కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి. అలాగే ప్రతి గ్రామంలో మండల కేంద్రంలో భవనిర్మాణ కార్మికులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలడిమాండ్ చేశారు.సిఐటియు నాయకులు తోట యాకయ్య, ఇసంపెల్లి ఐలేష్ కనకం వెంకన్న ,కారం రవి ఐలయ్య ,శ్రీను, సురేష్,సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ చేపట్టిన ధర్నా తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికె తప్పా గిరిజన జాతి మీద ప్రేమ కాదు

- జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి,దాట్ల మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్



**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 25:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కేటీఆర్ చేపట్టిన ధర్నా కార్యక్రమం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికె తప్పా గిరిజన జాతి మీద ప్రేమ కాదని జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి,దాట్ల మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్ అన్నారు. కేటీఆర్. ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలోని నెరేళ్ళ గ్రామంలో ఇసుక లారీలతో అమాయక జనాన్ని చంపిన ఘనుడు, ఇదేంటి అని అడిగిన బంధువులను కేసులు పెట్టి జైల్లో పెట్టిన నరరూప రక్షషుడు కేటీఆర్ అని సతీష్ అన్నారు. అలాగే మహాబాద్ జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజి కోసం గిరిజన భూములను లాక్కున చరిత్ర BRS పార్టీది అని, గిరిజనజాతి తరుపున పోరాడుతున్న కౌన్సిలర్ రవిని చంపిన హంతుకులు ఈరోజు ధర్నా చేయడం సిగ్గుచేటు అని సతీష్ విమర్శించారు. మల్లన్నసాగర్ రిజర్వాయర్ కోసం నాలుగువేల ఎకరాలు రైతులనుండి బలవంతంగా లాక్కొని పరిహారం ఇవ్వకుండా మోసం చేసిందని,ఇప్పటికి వారు న్యాయం కోసం హైకోర్టు చుట్టూ తిరుగుతున్నారని సతీష్ అన్నారు. కానీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులకు మార్కెట్ ధరకంటే అధికంగా చెల్లించడానికి ముందుకు వస్తే, అభివృద్ధిని అడ్డుకోవడానికి కొంతమంది రౌడిమూకలతో అల్లర్లు సృష్టించి పైశాచికంగా ఆనందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. పది ఏండ్ల మాయమాటలు, ఫకీరు మాటలకు తెలంగాణ ప్రజలు విసుగెత్తి అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో కారుకాల్చి వాత పెట్టారని, ఇకనైనా పద్ధతి మార్చుకొకపోతే వచ్చే స్థానిక ఎన్నికల్లో మీ పార్టీని మిమ్ముల్ని భూసమాది చేస్తారని సతీష్ హెచ్చరించారు.

# కస్నాతండాలో దుర్గామాత దేవాలయంలో మొక్క నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని హస్నా తండా దుర్గ మాత ఆలయ ప్రాంగణంలో మొక్క నాటిన జాతీయ నంది అవార్డు గ్రహీత నల్గొండసమ్మయ్య, జాతీయ జంతు సంక్షేమ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కస్నా తండా గ్రామపంచాయతీ పరిధిలోని దుర్గామాత దేవాలయంలో మరియు కిరాణం షాప్ ఆవరణలో బానోత్ అనూష - రవి నాయక్ వారిచే వేప,రవి,గులాబీ కొన్ని పూల మొక్కలు పండ్ల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మాట్లాడుతూ మానవాళి ప్రాణవాయువు పశు పక్ష్యాదులు బ్రతకడానికి చెట్లే మూలాధారం కనుక పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం అలవాటు చేసుకొని చెట్లను పెంచి పోషించాలన్నారు. పెరిగిన చెట్లు వటవృక్షాలు అయ్యి మంచి వాతావరణం గాలి నీడ ఆహారం అందించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ రాములు నాయక్,బానోత్ కృపాకర్,వినోద,కోటమ్మ, నీల గుగులోత్ కవిత, చిన్నారి,సాక్షి,తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డులు అన్ని కార్యాలయాల్లో నియమించండి




**తొలి అక్షరం/చెన్నారావుపేట, నవంబర్ 25:** చెన్నారావుపేట మండల తాసిల్దార్, ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసి నసమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్ వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ప్రతి మండల ప్రభుత్వ కార్యాలయాలు మరియు గ్రామ ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డు నియమించాలని తాసిల్దార్, మరియూ ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెపు ప్రణీత్ మాట్లాడుతూ..భారత రాజ్యాంగ బద్ధమైనటువంటి సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని మరియు గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయల మందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయలని మరియు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమంచారాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించాలని మరియు సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 4(1) (8) ప్రకారం స్వచ్ఛందం గా వెల్లడించాల్సిన 17.అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచగలరనికోరుతున్నాము అన్నారు సమాచార హక్కు చట్టం -2005 సెక్షన్ 26 ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు శాఖ పరమైన అవగాహాన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్, చెన్నారావుపేట యూత్ అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు



**తొలి అక్షరం/మిర్యాలగూడ, నవంబర్ 25:** నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములపల్లి ఆదర్శ పాఠశాలలో రాజ్యాంగం పైన జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పించనున్నట్లు ప్రిన్సిపల్ దీన సుజాత తెలిపారు. ఈ సందర్భంగా దీన సుజాత మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాల తో పాటు రాజ్యాంగం పైన సంపూర్ణ అవగాహన ఉన్నట్లయితే సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని అన్నారు కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా ఎస్సై వేములపల్లి డేగల వెంకటేశ్వర్లు భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ, కస్తూరి ప్రభాకర్, జన విజ్ఞాన వేదిక నాయకులు జె కొండల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, అరుంధతి ఫౌండేషన్ చైర్మన్ అమరారపు తిరుమలేష్ తెలంగాణ సాంస్కృతిక కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు రామ కమలహాసన్ పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ దీన సుజాత తెలిపారు.

# నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో రైతన్నల ఆగ్రహం

**• అధికారుల అలసత్వంతో ఆగ్రహించిన రైతులు**



**తొలి అక్షరం/నర్సంపేట, నవంబర్ 25:** నర్సంపేట వ్యవసాయమార్కెట్ లో ని ధాన్యం కొనుగోలు సెంటర్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టి రైతుల నుండి వెంట నేధాన్యంకొనుగోలుచేయాలి,రైతులు అనేక వేయ ప్రయాసలకు ఓర్చుకొని వరి పంటను పండించి మార్కెట్కు తీసుకు వచ్చినెల రోజులు అవుతున్నా నర్సంపేట వ్యవసాయ మార్కెట్లోని ధాన్యం కొనుగో లు సెంటర్లో అనేక కుంటిసాకులుచెబుతూ రైతులనుండి ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవరించినందు కు గాను నర్సంపేటవ్యవ సాయ మార్కెట్ గేటుకు తాలంవేసి రైతుల తో ధర్నా నిర్వహించడంజరిగినది.ఈ ధర్నా కార్యక్రమంలో సి.పి.ఐ,ఎంఎల్ వరంగల్ జిల్లా నాయకులు కామ్రేడ్ మోడెంమల్లేశం హాజరైమాట్లాడుతూ...వరి రైతులు ఈ సంవత్సరం సీజన్ ప్రారంభం నుండి అనేక ఇబ్బందుల ను ఎదుర్కొని పంటను పండించి ధాన్యాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లోని ప్రభుత్వ కొనుగోలు సెంటర్కు తీసుకు వచ్చి నెలరోజులు తిండి,నిద్రాహారాలు, మాని చలిలో అరుకాలం కష్టపడి ధాన్యం వద్ద రాత్రి వేళల్లో ఉన్నప్పటికీ ఒక్క రైతు వద్ద నుండి కూడా కొనుగోలు సెంటర్ వారు వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు చేయకపోవడం దుర్మార్గం అని దాన్యంలో తాలు డస్టు ఉందంటూ బస్తాకు మూడు కేజీలు అదనముగా కంటా పేట్టుటకు ఒప్పుకున్న రైతుల ధాన్యం కొనుగోలు చేస్తామని సెంటర్ నిర్వాహకులు చెప్పడం,అంటే ఎంతటి అక్రమాలుజరుగుతున్నాయో అర్థ మవు తుంది అని తెలియజేసారు.ఇంత బహిరంగంగా జరుగుతున్నా ప్రభుత్వ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది.వ్యవసాయ మార్కెట్లో గత నెల రోజులుగా రైతులు తమ ధాన్యాన్ని ఆరబోసి నిరంతరం సంచరిస్తున్న పందుల నుండి రక్షణ తీసుకొనిశ్రమ పడటంజరుగుతూ ఉన్నచివరికిప్రభుత్వమద్దతు ధరకు అమ్ముకుందామ నుకున్న రైతుల ఆశలు అడియాశలవుతున్నాయిఅని.దీనితో ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరల కు తమధాన్యాన్ని రైతులు అమ్ముకునే పరిస్థితినికల్పిస్తున్నారుకావునఇప్పటికైన అధికా రులు స్పందించి ఎలాంటి ఆంక్షలు లేకుండా కటింగ్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అక్కడికి వచ్చిన నర్సంపేట తహసిల్దార్ ని డిమాండ్ చేయటం జరిగినది. స్పందించిన తహసిల్దార్ సెంటర్ నిర్వాహకులను వ్యవసాయ శాఖ అధికారులను పిలిచి మాట్లాడి వెంటనే రైతులకు టోకెన్లు ఇప్పించడం జరిగినది. ఈకార్యక్రమం లోరైతులుఎడ్ల. ప్రతాపరెడ్డి, వెంకన్న,రమేష్,పూలక్కా,పద్మ,అరుణ,విజయ,రాజన్న,రవి,రాములు ,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మహా ధర్నాకు తరలివెళ్లిన మండల నాయకులు

**• మహాధర్నాలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు**



**తొలి అక్షరం/నరసింహుల పేట, నవంబర్ 25:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి మండల టిఆర్ఎస్ నాయకులు సభకు బయలుదేరారు అనంతరం టిఆర్ఎస్.గ్రామ పార్టీ కే జగదీశ్వర్. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా రైతులను,మహిళలను,ఎస్సీ,ఎస్టీ వర్గాలను మాయమాటలతో మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్, మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న, ఖాజా మియా, దాస రోజు రామాచారి, సతీష్, కొంపెల్లి నరేష్, రేఖ శ్రీను, రామకృష్ణ, మిర్యాల వెంకన్న, రవీందర్ రెడ్డి, రాము, సంజీవ, కిరణ్, నరసింహారెడ్డి, నాగన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణుల ఆరోగ్యానికి పోషకాహారం అవసరం

**• తొర్రూర్ ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పి.సుగుణాకర్ రాజు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 25:** గర్భిణులు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని తొర్రూర్ ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పి.సుగుణాకర్ రాజు అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో స్థానికుడు పారుపల్లి అప్పయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు ఫార్మసిస్ట్ పారుపల్లి మహేశ్వర్ సహకారంతో సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ పి.సుగుణాకర్ రాజు మాట్లాడుతూ...పోషకాహార లోపం వల్ల గర్భిణీలు రక్తహీనత సమస్య ఎదుర్కొంటున్నారని, దాన్ని అధిగమించేందుకు పోషకాహారం తీసుకోవడం తప్పనిసరని పేర్కొన్నారు.మహిళ గర్భం దాల్చినప్ప టి నుంచి బిడ్డకు జన్మనిచ్చే వరకు ఎలాంటి ఆరోగ్య సమ స్యలు తలెత్తకుండా ఉండేందుకు సమతుల ఆహారం తీసుకోవాలన్నారు.పారుపల్లి మహేశ్వర్ తండ్రి అప్పయ్య జ్ఞాపకార్థం పలు సేవలు చేయడం ప్రశంసనీయమన్నారు. పోషకాహారం అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జడ్ సీ రేగూరి శ్రీదేవి,పెద్ద వంగర అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్, వైద్యులు మీరాజ్, కిరణ్ కుమార్, ప్రియాంక, శంకర్, లయన్స్ ప్రతినిధులు రేగురి వెంకన్న,తీగల అమృతారెడ్డి,స్థానికులు జలగం సతీష్, ఎడ్ల రాజిరెడ్డి, ఎడ్ల యాకూబ్ రెడ్డి, బొమ్మగాని మహేష్,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పిఎస్ఆర్ విద్యార్థులు ఎంపిక




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 25:** రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు తొర్రూర్ మండలంలోని వెలికట్ట శివారు పరిధిలో ఉన్న పిఎస్ఆర్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆపాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైన,జిల్లాస్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ.ఈనెల 22న మహబూబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన అండర్ 8,10,12 బాల,బాలికల సబ్ జూనియర్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో తమ పాఠశాలకు చెందిన నలుగురు రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా,మరో 20 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పథకాలు సాధించారని తెలిపారు,రాష్ట్రస్థాయికి ఎంపి కైన వారిలో 6వ తరగతి విద్యార్థి గుగులోతు ప్రదీప్ 100 మీటర్లు, 6వ తరగతి విద్యార్థిని ధరావత్ ముక్తేశ్వరి 600 మీటర్లు,7వ తరగతి విద్యార్థి బానోత్ చరణ్ షాట్ పుట్,5వ తరగతి విద్యార్థి బానోతు రుషేంద్రనాథ్ జావేల్ త్రో పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.ఈ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన, జిల్లాస్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సోమేశ్వరరావు, ప్రిన్సిపాల్ బీనా రాజి,పిఈటి సోమన్న,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# మారిపెల్లి స్వాతి గోపి పుట్టిన రోజు సందర్భంగా పలుసేవా కార్యక్రమాలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 25:** తొర్రూర్ పట్టణానికి చెందిన మారిపెల్లి స్వాతి గోపి పుట్టిన రోజు సందర్భంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొర్రూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ.25వేల విలువ చేసే బోరు బావి మోటర్ అందజేయడం జరిగింది. అనంతరం పాలకేంద్రం వద్ద ఉన్న స్నేహ నివాస్ లో పిల్లలు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ తొ పాటు సంస్థ ప్రతిని ధులు,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లగచర్ల ఒక ఉన్మాదం రాజ్యం ప్రజలపై చేసిన వ్యూహాత్మక దాడి

**• పబ్బం గడుపుకుంటున్న లంబాడీ కుల సంఘాల చెంచా ప్రతినిధులు జాదవ్ రమేష్ నాయక్**





**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 25:** తెలంగాణ రాష్ట్రం లో లగచర్ల అనే మంటలో గిరిజన రైతులు పడి కేసు ల పాలు అయి సంగారెడ్డి జైలు లలో మగ్గుతుంటే ఆ మంటలో కాంగ్రెస్ కుంపటి దగ్గర కొంత మంది లంబాడీ సంఘాల నాయకులు చలి మంట కాచుకుంటే BRS పార్టీ కుంపటి దగ్గర కొంత మంది లంబాడీ సంఘాల నాయకులు చలి మంట కాచుకుంటూ జాతికి ద్రోహం చేస్తున్నారని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ధ్వజం ఎత్తారు. అనంతరం తొలి అక్షరముతో ఆయన మాట్లాడుతూ జాతి మీద చిత్త శుద్ధి ఉంటే పార్టీ లకు ప్రభుత్వానికి సింహ స్వప్నం లాగ మారాల్సిన ప్రతి పక్షం పాత్ర పోషించాల్సిన కొన్ని లంబాడీల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ మరియు BRS పార్టీ చెంచా లంబాడీ నేతల కు బానిసత్వం చేస్తూ కాన్షిరాం చెప్పిన చెంచా లకే చెంచాలుగా తయారు అయ్యారు అని దుయ్యబట్టారు.ఈ సందర్భముగా కన్షిరాం చెప్పిన మాటలను మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది దేశం లో ఉన్న బహుజన కుల సంఘాలు ఒక చేతి తో అడుక్కొని పబ్బము గడుపుకుంటే తెలంగాణ రాష్ట్రం లో ఉన్న కుల సంఘాలు రెండు చేతులతో ఆడుక్కొని పబ్బము గడుపుకుంటున్నాయి అన్న మాటలను నిజం చేస్తూ లంబాడీ కుల సంఘాల నాయకులు తీరు ఉంది అని ఎద్దేవా చేసారు. కొడంగల్ లంబాడీల పరిస్థితి మరీ దారుణంగా ఉంది మార్పు కావాలి అని BJP TRS CONGRESSలలో ఏ పార్టీ నీ వదలకుండా అన్ని పార్టీ లు తిరిగిన ఒక వ్యక్తిత్వం లేని నాయకుడిని గెలిపిస్తే ఆయనే మరల మా లంబాడీలకు హరి గోస పెట్టడాన్ని లంబాడీల ఐక్య వేదిక ద్వారా ఖండిస్తున్నాము అని తెలియ చేసారు.కొడంగల్ లో మీ పరిశ్రమకు కావాల్సిన భూమి నీ అంత పెద్ద ఆసామి ఎవరు అంటే వారి భూమి లాక్కోవాలని, లేకుంటే మీ ఊరిలో ఆ పరిశ్రమ పెట్టుకోవాలి అని సూచించారు, ఈ రాష్ట్రం లో ఎవరు అయిన వ్యవసాయం మీద ఆధార పడి ఉన్నారు అంటే అది కేవలం లంబాడీ జాతి కాబట్టి అటువంటి వాటి వారిని ప్రోత్సహించి వ్యవసాయాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు.రాష్ట్రం మొత్తం మీద దున్నలేని వారి భూమి నీ లంబాడీ రైతులు దున్నుకుంటారు అని అలా తక్కువ భూములు ఉన్న ఆ రైతులకు భూమి నీ సూచించి ప్రభుత్వమే కౌలు కు తీసుకొని లంబాడీ రైతులకు ఇవ్వాలి అని సూచించారు. లంబాడీల ఐక్య వేదిక డిమాండ్లువెంటనే అమాయక గిరిజన రైతులను బేషరతు గా వదలాలిఇన్ని రోజులు జరిగిన పంట నష్టానికి పరిహారం ప్రభుత్వం అమాయక గిరిజనులకు ఇవ్వాలిఅత్యుత్సాహం చూపించిన అధికార యంత్రాంగం మీద ఎస్సీ, ఎస్టీ కేసు లు నమోదు చేయాలి ఈ చిచ్చు కు బాధ్యులు అయిన పార్టీ నేతలను గుర్తించి కఠిన చర్య తీసుకోవాలి .

# స్వామి వివేకానందుడికి 'భజరంగ్ దళ్' పుష్పాంజలి

**• వివేకానందుడి బోధనలు యువతరానికి ఆదర్శం**

**• భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు**




**తొలి అక్షరం/చెన్నారావుపేట, నవంబర్ 25:** భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన వేదాంత, యోగా, తత్వశాస్త్ర పితామహుడు స్వామి వివేకానందుడిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రాములు పిలుపునిచ్చారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న స్వామి వివేకానందుడి విగ్రహాన్ని సోమవారం ఆయన సందర్శించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శివ రాములు మాట్లాడుతూ... వివేకానందుడి ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. యువతరం చెడు ప్రభావాలకు లోను కాకుండా సన్మార్గంలో నడవాలని అన్నారు. భారతదేశాన్ని మరింత శక్తివంతంగా తయారు చేయడానికి యువకులు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. విశ్వాసం, నమ్మకం సడలిపోకుండా, భయాన్ని వీడనాడి లక్ష్యం చేరేవరకు ప్రయాణించాలని కోరారు. వివేకానందుడు చెప్పినట్లు మందలో ఉండకుండా... వందలో ఒకడిగా ఉండేందుకు యువకులు ప్రయత్నించాలని శివ రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భజరంగ్ దళ్ చెన్నారావుపేట తాహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి.. ఎమ్మార్వో ఫణి కుమార్ ను కలిశారు. చెన్నారావుపేట బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వివేకానందుని విగ్రహం, ఆర్టీసీ బస్టాండ్ నిర్మించిన ప్రాంతాలతో పాటు... ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించిన భూమిని కూడా అధికారికంగా సర్వే చేయించాలని ఎమ్మార్వోకు కు విజ్ఞప్తి చేశారు. భూకబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని బయటికి తీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ వరంగల్ జిల్లా కన్వీనర్ ఆదిత్య సాయి, విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు చొల్లేటి జగదీశ్వర్, సురక్ష ప్రముఖ్ చరణ్ పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్... నేటి మహా ధర్నాను జయప్రదంచేయండి..

**- వికలాంగుల పోరాట సమితి మండల అధ్యక్షులు హెచ్చు వెంకటేష్...**


**తొలి అక్షరం/నెల్లికుదురు, నవంబర్ 25:** 26న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగేమహాధర్నాను జయప్రదంచేయాలనివికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు హెచ్చు.వెంకటేష్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో శనివారంవికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు హెచ్చు.వెంకటేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జిల్లా వి హెచ్ పి ఎస్ కార్యవర్గం కార్యదర్శి చెదుపాక.లక్ష్మణ్ రాము, పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షలు అన్ని జిల్లాకలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న వికలాంగుల 6000/-పెన్షన్ సమస్య మీద నేటికీ ప్రభుత్వం స్పందించకపోవడంబాధాకరమని,వికలాంగుల సమస్యల పట్ల ప్రభుత్వంనిర్లక్ష్య ధోరణి విడనాడాలని అన్నారు. ఎన్నికల సమయంలో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ 6000/-పెన్షన్ వెంటనే అమలు పరచాలని కోరుతూఈ నెల 26న చలో హైదరాబాద్ కార్యక్రమాన్నీ రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రంలో మండల కార్యవర్గ సభ్యులు అశోక్,సునీల్,పరుశురాం సారంగం మూసిపట్ల.జ్యోతి, హైమ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి.. అల్లుడి కోసమే ఆరాటం..!!

• మాది కెసిఆర్ గులాబీ దండు..పేదల జోలికి వస్తే తన్ని తరుముతాం..! • లగచర్లకు పోతే ఉరికించి కొట్టే వారు.. • 27 సార్లు ఢిల్లీకి పోయి చిల్లి గవ్వ తేలేని చేతగాని సిఎం.. • మానుకోట పోరాట స్ఫూర్తితో మరో యుద్ధానికి సిద్ధం...

• గిరిజనులకు న్యాయం జరగక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధం మానుకోట మహ ధర్నాలో రేవంత్‌కు కేటీఆర్ మాస్ వార్నింగ్...










**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్)నవంబర్ 25:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసం ఆరాటం పడుతున్నాడే తప్ప,అక్కడ ఉన్న పేద ప్రజల గిరిజనుల కు న్యాయం జరిగేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధ్వజమెత్తారు. కొత్త నియంత సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు మానుకోట గడ్డ సిద్ధమైందని హెచ్చరించారు. సీఎం సొంతనియోజకవర్గంలోనే నిరసనలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించే వరకూ తాము పోరాడతామని అన్నారు. రేవంత్ అల్లుడికి ఫార్మా కంపెనీ అప్పగించేందుకే రైతుల భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు.ప్రజల కోసం లబ్ధి చేకూర్చే పనులుచేయకుండా,కుటుంబానికి లాభం చేసేందుకే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శించారు. లగచర్లకు అధికారులు పోతే దాడి చేశారని.. రేవంత్ రెడ్డి పోతే ఉరికించి కొట్టే వారని హెచ్చరించారు. ఫార్మా విలేజ్ కోసం 3వేల ఎకరాలు సేకరిస్తామంటే లగచర్ల రైతులు నిరసనకు దిగారని చెప్పారు. 9నెలలుగా వారు నిరసన చేస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మహారాష్ట్రలో రేవంత్ రెడ్డిని తన్ని తరిమారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు రాళ్లతో కొడతామంటే భయపడతామనుకున్నారా అని ప్రశ్నించారు. ఇది కేసీఆర్ తయారు చేసిన సైన్యమని అన్నారు. ఊరూరా రేవంత్ రెడ్డి సర్కారుకు బుద్ధి చెప్పేందుకు రెడీగా తమ సైన్యం ఉందన్నారు.సోమవారం మహబూబాబాద్‌జిల్లా కేంద్రంలో బి ఆర్ ఎస్ ఆద్వర్యంలో జరిగిన మహా మహాధర్నా కా కేటీఆర్ పాల్గొని రేవంత్ ప్రభుత్వంపై నిప్పులు చెలిగారు.పదకొండు నెలల పాలనలో ప్రజలు విసుగు చెంది ప్రజా పాలనను చిదరించుకొంటున్నారని,ప్రజల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని,మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ హామిలు అమలు పరచడంలోవిఫలమైందన్నారు.గిరిజన దళితులు రైతులపై జరుగుతున్న దాడులకు నిరసనగా బీఆర్ఎస్ అండగా ఉంటామన్నారు. బీఆర్ఎస్ ధర్నాకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతినిచ్చింది. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్‌కు కొత్తగూడెం (పోచంపల్లి క్రాస్ రోడ్), చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, అర్వపల్లి , మరిపెడ బంగ్లా మీదుగా ధర్నాకు కేటీఆర్ చేరుకున్నారు.ఈ ధర్నాలోకార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజ్యసభ్య సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యానాయక్, బానోత్ హరిప్రియ, పెద్ది సుదర్శన్ రెడ్డి, తాటికొండ రాజయ్య,బాల్కనీ సుమన్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న,మాజీ జడ్పీ చైర్ పర్సన్ బిందు పాల్గొన్నారు. మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్థానిక బీఆర్ఎస్ నేతలు ధర్నాకు ఏర్పాట్లు చేశారు. బీఆర్ఎస్ ధర్నా సందర్భంగా భారీగా పోలీసులు మోహరించారు. భారీ కాన్వాయ్‌తో మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు ర్యాలీ తీశారు. ధర్నాలో జిల్లా వ్యాప్తంగా బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు 25 వేల పైగా పాల్గొన్నారు.

## లక్ష్మీకాంతమ్మకు నివాళు లర్పించిన జర్నలిస్టులు



**తొలి అక్షరం/నర్సంపేట, నవంబర్ 25:**నర్సంపేట వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేదర బోయిన శ్రీనివాస్ తల్లి మేదర బోయిన లక్ష్మీకాంత గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున సాయంత్రం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన తోటి జర్నలిస్టు లు లక్ష్మీకాంత మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి తమ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఆకారపు మోహన్, కోశాధికారి జెల్ల నరేష్, కమిటీ సభ్యులు నరేష్, సుమంత్, నాగరాజు, శ్రీకాంత్, ఏకాంబరం తదితరులు నివాళులర్పించారు.

## మహా ధర్నాకు కదం తొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు





**తొలి అక్షరం/చిన్న గూడూరు నవంబర్ 25:** లగచర్ల ఘటనకు వ్యతిరేకంగా గిరిజనులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు మేఘ్యాతండా నుంచి కదం తొక్కిన పార్టీ శ్రేణులు. సోమవారం మాజీ మంత్రులు రెడ్యానాయక్, మానుకోట బీఆర్ఎస్ అధ్యక్షులు కవిత ల ఆదేశాల మేరకు చిన్నగూడూరు మండలంలోని మేఘ్యాతండా గ్రామం నుంచి మహాధర్నకు సోషల్ మీడియా అధ్యక్షుడు బాధావత్ సురేష్ ఆధ్వర్యంలో సుమారు 50 మందికి పైగా మహాధర్నకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ లంబాడీలపై దాడులు చేసిన ఏ ప్రభుత్వం నిలబడలేదని, నిలబడబోదని భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీ దేనని దిమా వ్యక్తం చేశారు. గెలిసి సంవత్సర కాలం పూర్తికావస్తున్నప్పటికీ పిడికెడు మట్టి కూడా పోయలేకపోయారని ఏదేవా చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను అమలు చేసి కాంగ్రెస్ నాయకులను స్థానిక సంస్థల ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్యానాయక అభిమానులు గ్రామ అధ్యక్షులు భూక్య చిరంజీవి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్, వీరన్న, కృష్ణ, రెడ్డి, రఘు, శ్రీకాంత్, భద్రు, బిక్కు, లాల్ సింగ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శెభాష్ మానుకోట పోలీసు..

• మానుకోట పోలీస్ సక్సెస్..

• రాష్ట్రం దృష్టినంతా తనవైపు తిప్పుకున్న మానుకోట బిఆర్ఎస్ మహాధర్నా..






**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్) నవంబర్ 25:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ తల పెట్టిన మహాధర్నా విజయ వంతం చేయడంలో మానుకోట పోలీసులు సక్సెస్ అయ్యారని చెప్పవచ్చు,మానుకోట పోలీసులు శెభాష్ అని పించుకున్నారు.గత వారం రోజులుగా ఎదురు చూస్తున్న మానుకోట ప్రజల చూపు,సోమ వారం జిల్లా కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ నిర్వహించే మహా ధర్నా వైపు అత్యంత ప్రశాంతంగా, చిన్న అవాంతరం, అవాంచనీయ సంఘటన కూడా లేకుండా ముగియడంలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహించిన పాత్ర అత్యంత అభినందనీయం.మరిపెడ నుండి మహబూబాబాద్ దాకా.మహబూబాబాద్ పట్టణంలోనూ, సభాస్థలి వద్ద, పార్కింగ్ ఏర్పాట్లలో, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా తీసుకున్న జాగ్రత్తలలో, ఇలా ప్రతిచోటా పోలీస్ శాఖ తమ పాత్రను అడుగడుగునా అత్యంత విజయవంతంగా నిర్వహించారు.మానుకోట లో ఏదో జరగబోతుందంటూ వ్యాపించిన ఊహాగానాలను, అంచనాలను తలకిందులు చేస్తూ, చిన్న విమర్శకు కూడా తావులేకుండా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఆదేశాలతో పోలీస్ యంత్రాంగం విధులు నిర్వహించిన తీరును ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు.ఎవ్వరిని నొప్పించక, ప్రజలను మెప్పించే విధంగా,మహబూబాబాద్ జిల్లా ప్రశాంతంగా ఊపిరి పీల్చుకునేలా విధులు నిర్వహించిన.మానుకోట పోలీస్ లకు మరో మారు శహభాష్ అనక తప్పదు..

## ఆపదలో ఉన్న యాదవ కుటుంబానికి ఆర్థిక సహాయం

• అండగా నిలిచిన యాదవులు

**తొలి అక్షరం/కోరుట్ల నవంబర్ 25:** ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి ఆ పదలో ఉన్న సాటియాదవ కుటుం బానికి 80.000 ఏనబై వేల రూపా య లు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన యాదవులు.కోరుట్ల నియోజక వర్గం పైడిమడుగు గ్రామానికి చెందిన వికలాంగుడు మ్యాకల ఆశన్న యాదవ్ అకస్మాత్తుగా ఇటీవల మృతి చెందినాడు ఇత నికి భార్య (37)కూతురు సంధ్య (16)ఇద్దరు కవల పిల్లలు రామ్ (14)లక్ష్మణ్ (14)తల్లీ రాజవ్వ (65) ఉన్నారు వీళ్లది నిరుపేద కుటుంబం చిన్న పెంకుటిల్లు తప్ప ఏమి లేదని టీ వి ఎస్ వి జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వర్కిం గ్ ప్రెసిడెంట్ గనవేని మల్లే ష్ యాదవ్ కు తెలుపగా స్పందించి జిల్లాలో ఉన్న యాదవులకు తెలియచేసి మానవతా దృక్పథంతో విరాళాలు సేక రించి సాటి కుటుంబానికి ఆర్థికంగా అం డగా నిలబడుదామని కోరగా జిల్లాలోని యాదవులందరు స్పందించి 85.216 అ క్షరాల ఏనబై ఐదు వేల రెండు వందల పదహారు రూపాయలు విరాళాలు ఇవ్వ గా ఆదివారం పైడిమడుగు గ్రామంలో బాధిత కుటుంబానికి యాదవులందరు కలిసి డబ్బులను అందచేశారు.ఈ సం దర్భంగా మల్లేష్ యాద వ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద యాదవ కు టుంబాలను ఇక ముందు కూడా యాద వులందరం కలిసి ఆదుకుని అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

• 2,3,4 తేదీలలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలి

• జిల్లా కమిటీ సమావేశంలో ఎస్ వీరయ్య




**తొలి అక్షరం/మిర్యాలగూడ, నవంబర్25:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించాలని దీనికి కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. డిసెంబర్ 2 3 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య అధ్యక్షతన సోమవారం సాయంత్రం మిర్యాలగూడలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. ఎన్నికల ముందు పాలకులు అనేక హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారని, ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామస్థాయిలో ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా ఉద్యమాలు చేయాలన్నారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్లనే కష్ట జీవుల సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణ చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మతం పేరిట ప్రజల్లో విద్వేషాలు సృష్టించి ప్రజా సమస్యలు పక్కా దారి పట్టే విధంగా పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడ లో సిపిఎం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని కోరారు.డిసెంబర్ 2న మహా ప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, కూన్ రెడ్డి నాగిరెడ్డి, సయ్యద్ హాషం, సిహెచ్ లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో జరగబోయే సిపిఎం 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

• పోస్టల్ ఆవిష్కరిస్తున్న సిపిఎం పార్టీ మహిళా నాయకురాళ్లు

**తొలి అక్షరం/మిర్యాలగూడ, నవంబర్ 25:** మిర్యాలగూడలో జరగబో యే సిపిఎం పార్టీ 21వ జిల్లా మహాసభలు డిసెంబర్ 2 3 4 తేదీలలో జరగబోయే మహాసభలను జయప్రదం చేయాలని పోస్టల్ ఆవిష్కరిస్తున్న సిపిఎం పార్టీ నాయకు రాళ్లు. ఈ మహాసభకు ప్రతి ఒక్కరు ఆర్థికంగా విరాళాలు ఇవ్వాలని ఈ మహాసభకు మహిళలు పార్టీ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని అన్నారు. పాదూరు గోవర్ధన, మనుల అరుణ, కంచర్ల ఊర్మిళ, కౌసల్య, పోగొట్టి పూలమ్మ, మునిసా బేగం, శీలం పద్మ, రమణ తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు




# కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తా

**● మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి ● రైతును రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు ● రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధు సర్కార్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింది ● పాలకుర్తిలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి గిరిజన సాంప్రదాయాలతో నృత్యాలు ● ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 25:** కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తా అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.పాలకుర్తి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవా మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన లావుడ్య మంజుల భాస్కర్, వైస్ చైర్మన్ అనుమూల మల్లారెడ్డి, మరియు మార్కెట్ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి, శుభాకాంక్షలు తెలిపిన..పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రేడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డా, రామచంద్రు నాయక్ , తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ , పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి గిరిజన సాంప్రదాయాలతో నృత్యాలు చేసినా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి , ప్రభుత్వ విప్ డా, రామచంద్రు నాయక్ ఈ సందర్భంగా పాలకుర్తి ఎంమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డీ మాట్లాడుతూ..పార్టీలో కష్ట పడేవారికి తగిన గుర్తిపు ఉంటుంది అని, నూతనంగా నియమితులైన సభ్యుల%శీ%దరికి శుభాకాంక్షలు తెలిపారు, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు, రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి, రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడలని తెలిపారు, మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి, దళారుల వ్యవస్థ లేకుండా చేయాలనీ అనీ, రైతును రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు, చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధు సర్కార్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింది, కొడకండ్ల వ్యవసాయ కమిటీని ఆదర్శవంతంగా తీర్చిదితున్నానని తెలిపారు, బీఆర్ఎస్ విధ్వస పాలనా నుండి రాష్ట్ర%శీ% ఇప్పుడుప్పుడే వికాసం వైపు పయనిస్తుధని తెలిపారు..ఈ సమావేశంలో మాజీ ఎంపీ రవీందర్ నాయక్, డా, లక్ష్మి నారాయణ, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ మరియు మండల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, రైతులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**తొలి అక్షరం/కోరుట్ల నవంబర్ 25:** ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బా బును మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సన్మానిం చా రు.సోమవారం హైదరాబాదు లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆయన ని వాసంలో టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు తో కలసి గోవర్ధన్ మంత్రి శ్రీధర్ బాబును మ ర్యా దపూర్వకంగా కలిసి పుష్పగు చ్ఛం అందజేసి ఘనంగా సన్మానిం చారు. తనపై నమ్మకంతో వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ గా ని యామకానికి కృషి చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి స త్యం రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్ట ణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబో ద్దీన్ పాషానాయకులు కూన రాకేష్ గిరి మహబూబ్ కాంగ్రెస్ పార్టీ కత్త ర్ సెల్ అధ్యక్షుడు కారం మారుతి గోరుమంతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష విజయవంతంగా పూర్తి

**● బోడుప్పల్ నుండి కాలినడకన శబరిమలై ● శబరిమలై అయ్యప్ప ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్ష**




**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, నవంబర్ 25:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన సింగిరెడ్డి రాజారెడ్డి,తిరుమల్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డిలు శ్రీ అయ్యప్ప స్వామి మాలధారణ చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో 41రోజులపాటు అయ్యప్ప స్వామి దీక్ష విజయవంతంగా పూర్తి చేసి,శబరిమల శ్రీ అయ్యప్ప స్వామిని బోడుప్పల్ భీంరెడ్డి నగర్ నుండి శబరిమల వరకు పాదయాత్ర చేసుకుంటూ వెళ్లారు. కాలినడకన శబరిమలై వెళ్లడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. అయ్యప్ప స్వామిని దర్శించుకుని స్వామి కరుణాకటాక్షాలు పొందారు.

# ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే ఎంతో అభివృద్ధి చేశాం

**● ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తాం ● ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు -2024 హుస్నాబాద్ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**● హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో ముందుంచుతా**



**తొలి అక్షరం/హుస్నాబాద్:** తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రైసింగ్ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 సాంస్కృతిక కార్యక్రమాల హుస్నాబాద్ లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద 80 మంది కళాకారులతో అట్టహాసంగా జరిగింది.. కళాకారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ నాటికల రూపంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో అమలు చేస్తున్న పథకాలు సంక్షేమము, అభివృద్ధి చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హుస్నాబాద్ లో జరిగిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సభకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభకు హుస్నాబాద్ నియోజకవర్గం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో కళాబృందాలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. వంతడ్పుల నాగరాజు బృందం హుస్నాబాద్ లో చేసిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలు గత 11 నెలలుగా రాష్ట్రంలో నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాల భర్తీ, గద్దర్ కు జ్ఞాపకంగా గద్దర్ అవార్డ్స్, రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు జరుగుతుంది. సన్నధాన్యానికి 500 బోనస్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, యువ వికాసం తదితర పథకాలను పాటల రూపంలో వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాది క్రితం రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందనీ హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గా మంత్రి గా అయ్యానని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు.ఏడాది కాలంగా ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు చెప్పడానికి ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు పేరుతో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుందనీ తెలిపారు.మొదటి సంవత్సరంలోనే ఇంత అభివృద్ధి జరిగిందనీ వచ్చే 4 సంవత్సరాల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో ముందించుతానని తెలిపారు. తనని గెలిపించిన ఏడాదిలోనే ఇంత అభివృద్ధి జరిగిందని నియోజకవర్గ ప్రజలు ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. మీ ఎమ్మెల్యే గా మంత్రిగా ప్రజల పక్షాన అండగా ఉంటున్నానని హుస్నాబాద్ గౌరవాన్ని మరింత పెంచుతానని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తుందని ఇంటికి వచ్చి గతంలో ఇచ్చిన గ్యారంటీ కార్డ్స్ హామీలు అన్ని అమలు చేస్తమని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు పడుతున్నాయని తెలిపారు.రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తైందనీ 2 లక్షల పైన ఉన్న వారి రుణమాఫీ కూడా అవుతుందన్నారు ..10 ఏళ్లలో గురుకుల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తమ ప్రభుత్వంలో 40 శాతం డైట్ %డ% కాస్మొటిక్ చార్జీలు పెంచామన్నారు.కుర్చీ వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టు కడతమన్నారనీ కానీ పట్టించుకున్న పాపాన పోలేదని ,ఇప్పుడు కాలువల నిర్మాణం కోసం 430 కోట్లు కేటాయించి భూసేకరణ జరుగుతుందని తెలిపారు.హుస్నాబాద్ లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.త్వరలోనే హుస్నాబాద్ పట్టణంలో 150 పడకల ఆసుపత్రికి శంఖు స్థాపన జరుగుతుందన్నారు. హుస్నాబాద్ నుండి కరీంనగర్ హుస్నాబాద్ జనగాం వెళ్ళే రోడ్ల విస్తరణ జరుగుతుందని ,ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి శెట్విన్ కేంద్రాన్ని తెచ్చామని గుర్తు చేశారు.టామ్ కాం కంపెనీ ద్వారా విదేశాలకు వెళ్ళే వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తమన్నారు.ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ , 500 కి గ్యాస్,10 లక్షల ఆరోగ్య శ్రీ, అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుందనీ అందరూ సమాచారం ఇవ్వాలని కోరారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ తెలంగాణ పోరాట స్ఫూర్తి ,త్యాగాలు ,మన భాష, మన సంస్కృతి తెలంగాణ పండగలు చాటి చెప్పే విధంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి నీ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో 3 లక్షల 25 వేల కుటుంబాలకు 3 లక్షల 15 వేల కుటుంబాలు సర్వే పూర్తైందన్నారు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనో చౌదరి, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు,ముఖ్య నేతలు

# ఉద్యోగం వచ్చి నెల జీతం అందుకునే లోపే అనంత లోకాలకు...

**- విధులకు హాజరవుతూ మార్గ మధ్యలో మృత్యువాత**

**తొలి అక్షరం/బయ్యారం,గార్ల నవంబర్ 25:** మండలంలో కొత్తపేట గ్రామానికి చెందిన సంద్ర ఉపేందర్ సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్తానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈ మధ్య పడిన డీఎస్సీ ఉపాధ్యాయ పోస్ట్ నియామకాల్లో ఎస్జిటి ఉపాధ్యాయునిగా నియా మకయ్యారు. విధులకు హాజరయ్యే క్రమంలో గంగారం మడే గూడెం మార్గం మధ్యలో ద్విచక్ర వాహనంనకు వెనుక నుండి లారీ ఢీకొనడంతో టూ వీలర్ నడుపుతూ అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. ఉద్యోగ సంభరం లేకుండానే వారింట్లో విశాధచ్చాయలు అలుముకున్నాయి, మృతుని పార్థివ దేహాని సొంత గ్రామం కొత్తపేట కి బంధువులు తరలించారు. మృతుని పార్థీవ దేహానికీ ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడు సంద్ర ఉపేందర్ కు శాంతి చేకూరాలని ఆశిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# ప్రతాపగిరి శ్రీనివాస్‌ను సత్కరించిన ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 25:** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జెడ్. పి హాల్ హనుమకొండ నందు జరిగిన ఆత్మీయ అభినందన సభకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిధి గా హాజరై ఎస్ ఎ హిందీ గా ప్రమోషన్ పొందిన ప్రతాపగిరి శ్రీనివాస్ మరియు ఇతర స్కూల్ అసిస్టెంట్లను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. డి అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. టి క్రాంతి కృష్ణ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు సొల్లేటి లక్ష్మి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదత్ అలీ తో కలసి సన్మాణించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ మిగిలిపోయిన 1000 భాషా పండిత పోస్టులకు ప్రమోషన్ ఇప్పించేందుకు ముఖ్యమంత్రి ద్వారా త్వరలోనే సహకారం అయ్యేటట్టు చేస్తానని మిమ్మల్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దగ్గరకు తీసుకెళుతానని, హామీ ఇచ్చారు. అలాగే 317 సమస్య పరిష్కారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ



సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ హనుమకొండ జిల్లా శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడమైనది ఈ కార్యక్రమం లో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. డి అబ్దుల్లా , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. టి. క్రాంతి కృష్ణ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు సొల్లేటి లక్ష్మి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదత్ అలీ తిరుపతయ్య, జిల్లా కార్యదర్శి కురిమిళ్ల సారయ్య బిక్షపతి, రేపాల అశోక్, ఎ. కుమార్, బత్తిని వేణుగోపాల్, గంగాధర్, దామోదర్, రాజమహేందర్,. తదితరులు పాల్గొన్నారు.